క్లుప్తంగా

చే గువేరా వర్ధంతి



చే గువేరా చిత్రపటానికి కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

నల్లగొండ టౌన్: ప్రపంచ విప్లవ వీరుడు చే గువేరా 58వ వర్ధంతిని గురువారం నల్లగొండలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చే గువేరా చిత్రపటానికి డీవైఎఫ్ఐ నాయకులు నివాళులర్పించి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గుండాల నరేష్, పోకల శశిధర్, భీమగాని గణేశ్, ఎడ్ల తరుణ్, బూరుగు గోపీకృష్ణ, యాదగిరి, లక్ష్మణ్, గణేశ్, నవీన్, రాకేష్, శివ, కిరణ్, పాల్గొన్నారు.

పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలి



మాట్లాడుతున్న వీరారెడ్డి

నల్లగొండ టౌన్: పేదలకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం నల్లగొండలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా సమస్యలపై పోరాటం చేసే సీపీఎం అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, యువతకు ఉపాధి కల్పించాలని అనేక సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించామని అన్నారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారి ఐలయ్య, సయ్యద్ హాశం, వి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పాఠశాలకు కథల పుస్తకాలు అందజేత



పుస్తకాలు అందజేస్తున్న బుచ్చిరెడ్డి

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణానికి చెందిన రచయిత, ఉపాధ్యాయుడు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి గురువారం నల్లగొండ మండలంలోని మర్రిగూడ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు బాల సాహిత్య కథల పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బుచ్చిరెడ్డి మాట్లాడుతూ తాను రాసిన మొలకలు, బంతిపూలు బహుమతి, ఊగుతున్న ఉయ్యాల వంటి కథలు, గేయాల పుస్తకాలతోపాటు అనేక బాల సాహిత్య పుస్తకాలను ఉచితంగా అందజేశానని తెలిపారు విద్యార్థులు కథల పుస్తకాలు చదవడం వల్ల నైతిక విలువలు పెంపొందడమే కాకుండా పఠనాభివృద్ధి పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బత్తుల భాస్కర్, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు సుప్రియ, సురేందర్, శ్రీనివాసచారి, జ్యోతి, కోమటిరెడ్డి అరుణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అలుగు పోస్తున్న మాధవ ఎడవెల్లి చెరువు



అలుగుపోస్తున్న చెరువు

నార్కట్‌పల్లి: మండలంలోని మాధవ ఎడవెల్లి చెరువు గురువారం అలుగు పోసింది. 13 ఏళ్ల క్రితం ఈ చెరువు నిండింది. ప్రస్తుతం బ్రాహ్మణ వెల్లంల సముద్రం ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేయడంతో నార్కట్‌పల్లి చెరువు నిండి అలుగు పోసింది. అనంతరం ఆ చెరువు నీరు మాధవ ఎడవల్లి చెరువులోకి రావడంతో ప్రస్తుతం ఈ చెరువు కూడా నిండి అలుగు పోస్తోంది. ఈ చెరువు ద్వారా దాదాపు 90 ఎకరాల వరకు సాగవుతుందని చెరువు చైర్మన్ తుపాకుల వెంకన్న తెలిపారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ద్వారా ఈ చెరువులోకి నీళ్లు రావడానికి రైతులు వారి సొంత ఖర్చుతో గోపలాయపల్లి చెరువు నుంచి నార్కట్‌పల్లి చెరువు వరకు కాలువ తీశారని ఆయన తెలిపారు.

బాక్సింగ్ పోటీలకు ఎంపిక

మిర్యాలగూడ : ఇండోర్ స్టేడియంలో ఈనెల 6న నిర్వహించిన అండర్ –17 బాక్సింగ్ జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో మిర్యాలగూడ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థి నవదీప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కెకె. జయరాజన్ తెలిపారు. గురువారం ప్రతిభ చాటిన నవదీప్‌ను పాఠశాలలో ఆయన అభినందించి మాట్లాడారు.

సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయరూ..

- ఆరు నెలల క్రితం బైపాస్ రోడ్డు నిర్మాణం పూర్తి
- నేటికీ ఏర్పాటు చేయని సెంట్రల్ లైటింగ్
- రాత్రి సమయంలో ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు, వాహనదారులు



తిప్పర్తి సమీపంలో బైపాస్ రోడ్డు

తిప్పర్తి : ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా తిప్పర్తి మండల కేంద్రంలో ఆరునెలల క్రితం తిప్పర్తి సమీపం నుంచి బైపాస్ రోడ్డును నిర్మించారు. బైపాస్ రోడ్డుకు రెండు జంక్షన్‌లు ఏర్పాటు చేశారు. పోలీస్‌స్టేషన్ సమీపంలో ఒక జంక్షన్, ఎస్సీ కాలనీ సమీపంలో మరో జంక్షన్ ఏర్పాటు చేశారు. అయితే ఈ జంక్షన్‌లలో కనీసం లైటింగ్ ఏర్పాటు చేయలేదు. నార్కట్‌పల్లి–అద్దంకి రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. ఈ బైపాస్ రోడ్డు నుంచి తిప్పలమ్మగూడెం, సైదబాయిగూడెం, పాల్వాయిగూడెం గ్రామాల ప్రజలు రోడ్డు దాటుతుంటారు. బైపాస్‌లో లైటింగ్ ఏర్పాటు చేయకపోవడం వల్ల రాత్రి సమయంలో ప్రజలు రోడ్డు దాటేటప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

తిప్పర్తి మండల కేంద్రంలో తప్పిన ట్రాఫిక్ కష్టాలు

తిప్పర్తి బైపాస్ రోడ్డు దాదాపు 800 మీటర్లు ఉంటుంది. రాంకీ సంస్థ ఈ బైపాస్ నిర్మాణం చేపట్టింది. ఈ బైపాస్ నిర్మించడంతో అద్దంకి–నార్కట్‌పల్లి హైవేపై వెళ్లే వాహనాలు తిప్పర్తి మండల కేంద్రంలోకి రాకుండా బైపాస్ మీదుగానే వెళ్తున్నాయి. దీంతో తిప్పర్తి మండల కేంద్రంలో ట్రాఫిక్ ఇబ్బందులు తప్పాయి. అయితే బైపాస్ అవతల ఉన్న గ్రామాల ప్రజలు ఈ బైపాస్ దాటేందుకు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో అయితే లైట్లు లేకపోవడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. హైవే అధికారులు స్పందించి తిప్పర్తి బైపాస్ రోడ్డులో సెంట్రల్ లైటింగ్ తోపాటు, జంక్షన్‌లలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని వాహనదారులు, ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఇబ్బందికరంగా ఉంది



రాంకీ సంస్థ బైపాస్ రోడ్డు నిర్మించి ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ బైపాస్ రోడ్డుకు కనీసం లైటింగ్ ఏర్పాటు చేయలేదు. లైటింగ్ లేకపోవడంతో రాత్రి సమయంలో రోడ్డు దాటే సమయంలో ఇబ్బందికరంగా ఉంటోంది. అధికారులు స్పందించి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసేలా చూడాలి.

– గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, తిప్పలమ్మగూడెం

కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలి

- నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, పక్కన బండా నరేందర్‌రెడ్డి

నకిరేకల్ : ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జెడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. నకిరేకల్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో గురువారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ అభివృద్ధి హామీలు కాగితాలకే పరిమితం అయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్ బాకీలను ప్రజలకు వివరిస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఆచరణ సాధ్యం కాని హామీలను ప్రజలకు ఆశచూపి వారిని నమ్మించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. మళ్లీ కేసీఆర్ పాలన కావాలని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచినా ఇంకా ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సందినేని వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు తరాల బలరాం, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పల్‌రెడ్డి మహిందర్‌రెడ్డి, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, మారం వెంకట్‌రెడ్డి, ఐలయ్య, మల్లేశం, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

- తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్



ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

శాలిగౌరారం: అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శాలిగౌరారం మండల కేంద్రంలో బీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఇంటింటికి కాంగ్రెస్ బాకీకార్డు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల కేంద్రంలోని నకిరేకల్–గురుజాల ప్రధాన రోడ్డుపై కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించడంతోపాటూ ఆ కార్డులను ప్రజలకు అందజేసి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి 22 నెలలు గడిచినా ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తోందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, కట్ట వెంకట్‌రెడ్డి, చాడ హతీష్‌రెడ్డి, మామిడి సర్వయ్య, గుండా శ్రీనివాసులు, గుజిలాల్ శేఖర్‌బాబు, జేరిపోతుల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ఎదుట విద్యార్థుల తల్లిదండ్రుల ధర్నా



ధర్నా చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

నల్లగొండ: జిల్లా కేంద్రంలోని మాస్టర్ మైండ్ స్కూల్ వద్ద ఆ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు గురువారం ధర్నా చేశారు. గత నెల 4న మాస్టర్ మైండ్ స్కూల్ బస్ కింద పడి బాలిక చనిపోవడంతో ఆ స్కూల్‌ను సీజ్ చేసిన విషయం తెలిసిందే. ఆ పాఠశాలలో మిగతా విద్యార్థుల ఏ పాఠశాలకు వెళ్లినా మధ్యలో చేర్పించుకోకపోవడంతో వారి భవిష్యత్ అగమ్యగోచరంగా మారింది. పాఠశాలను సీజ్ చేయడంతో తమ పిల్లల చదువులకు ఆటంకం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పిల్లలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను కోరారు.

ధాన్యం ఆరబెట్టుకుని తీసుకురావాలి



నకిరేకల్ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏడీఏ జానిమియా

నకిరేకల్ : ధాన్యం ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని నకిరేకల్ వ్యవసాయ డివిజన్ ఇన్‌చార్జ్ ఏడీఏ ఎండీ జానిమియా అన్నారు. తాటికల్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో చీమలగడ్డ, చందుపట్ల, తాటికల్, నెల్లిబండ, మంగళపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు చేయాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో పీఏసీఎస్ సీఈఓ జగన్‌రెడ్డి, మానిటరింగ్ అధికారి జమీల్, సిబ్బంది నాగరాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం: ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జ్ తహసీల్దార్ వరప్రసాద్ అన్నారు. శాలిగౌరారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ×ఏ×గ్రేడ్ ధాన్యంకు రూ.2389, ×బీ×గ్రేడు ధాన్యంకు రూ.2369 మద్దతు ధర లభిస్తుందన్నారు. సన్న రకం ధాన్యంకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తుందన్నారు. కార్యక్రమంలో సహకార శాఖ మానిటరింగ్ అధికారి నాగేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి సౌమ్యశ్రుతి, వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి చీనానాయక్, ఆర్ఐ అజారుద్దీన్, పీఏసీఎస్ సీఈఓ నిమ్మల ఆంజనేయులు, ఏఈఓలు శ్రావణ్‌కుమార్‌రెడ్డి, ఝాన్సీ, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

తపాలా వ్యవస్థపై అవగాహన

మర్రిగూడ : ప్రపంచ తపాలా దినోత్సవం సందర్భంగా మర్రిగూడ మండలంలోని దామెరభీమనపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం తపాలా వ్యవస్థపై పాఠశాల హెచ్ఎం ఉదావత్ లచ్చిరాం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై.మంజులత, కొండ శ్రీనివాస్, సబావత్ వెంకట్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సూత్రాలు పాటించాలి

రామగిరి(నల్లగొండ): ప్రతిఒక్కరూ ఆరోగ్య సూత్రాలు తెలుసుకుని పాటించాలని డాక్టర్ ఆర్.మంజుల, డాక్టర్ సుచరిత అన్నారు. నల్లగొండ పట్టణంలోని ఓక్ ట్రీ పాఠశాలలో నల్లగొండ ఒబెస్ట్రిక్, గైనకాలజికల్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం ఆరోగ్య సూత్రాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్య సమస్యలను ముందుగా గుర్తించి జీవన శైలిని మెరుగుపర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ తుమ్మలపల్లి హనుమంతరెడ్డి, డైరెక్టర్ గడ్డం మంగారెడ్డి, వై.సునిల్‌రెడ్డి, డా.రాజేశ్వరి, డా.జ్యోతి, డా. విశ్వజ్యోతి, లైన్స్ క్లబ్ మెంబర్ దీపిక తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలకు రైతులకు అపార నష్టం



కట్టంగూర్ : వర్షానికి తడిసిన వరిధాన్యం



తిప్పర్తి : తడిసిన ధాన్యం ఎత్తుకుంటున్న రైతు

కట్టంగూర్ : ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం చేతికొచ్చే దశలో వర్షాలు కురవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి నెలకొంది. బుధవారం రాత్రి కురిసిన వర్షానికి కట్టంగూర్ మండలంలోని పామనగుండ్ల, పరడ, కల్మెర, ఈదులూరు, కట్టంగూర్, అయిటిపాముల, చెర్వుఅన్నారం, కురుమర్తి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పోసిన వరిధాన్యం తడిసి ముద్దయిపోయింది. వర్షాలకు ఆయా గ్రామాల్లో కోతకు వచ్చిన వరిచేలు నేలకొరిగాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కట్టంగూర్‌లో ఉన్న పెద్దవాగు ఉధృతంగా ప్రవహించింది.

తిప్పర్తి : రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తిప్పర్తి మండలంలో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాలకు వరిచేలు నెలకొరిగాయి. కొనుగోలు కేంద్రాల్లోకి తీసుకొచ్చిన ధాన్యం తడిసి ముద్దయింది.

పార్టీ దిమ్మెలకు బతుకమ్మ చీరలు !





మంగళపల్లిలో పార్టీ దిమ్మెలకు గుర్తులు కనబడకుండా చుట్టిన చీరలు

నకిరేకల్ : స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులో భాగంగా నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామ ప్రధాన కూడలిలో ఉన్న వివిధ పార్టీల దిమ్మెలకు అధికారులు చీరలు చుట్టారు. బతుకమ్మ చీరలు పంచాయతీ కార్యాలయంలో నిల్వ ఉండడంతో వాటిని దిమ్మెలకు చుట్టారని స్థానికులు ఫొటోలు తీసి వాట్సాప్ గ్రూపుల్లో వైరల్ చేయడంతో చర్చనీయంగా మారింది. ఈ విషయంపై ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సుధాకర్‌ను వివరణ కోరగా.. ఎన్నికల కోడ్ అమలులో భాగంగా పార్టీల దిమ్మెలకు గుర్తులు కనపడకుండా రంగుల వస్త్రాలు చుట్టామని తెలిపారు. ఈ చీరలు బతుకమ్మ చీరలు కావన్నారు. ఈ విషయం తమ దృష్టికి రావడంతో విచారణ చేసి కలెక్టర్‌కు నివేదిక పంపామన్నారు.

చిరుధాన్యాల్లో పోషక విలువలు అధికం



మునుగోడు : బహుమతి అందజేస్తున్న సీడీపీఓ

మర్రిగూడ : చిరుధాన్యాలను ప్రతిరోజూ తప్పనిసరిగా తీసుకోవాలని, చిరుధాన్యాల్లో అధిక పోషక విలువలు ఉంటాయని, రక్తహీనత నివారిస్తాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ముమ్మడి యశోద అన్నారు. పోషణమాసం సందర్భంగా మర్రిగూడ మండలంలోని యరగండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.వాసుదేవరావు, అంగన్‌వాడీ టీచర్ రజిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదతరులు పాల్గొన్నారు.

చిట్యాల: మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో ఐసీడీయస్ ఆధ్వర్యంలో గురువారం పోషణ మాసోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు పోషకాహారంపై ఐసీడీఎస్ సిబ్బంది అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునిత, ఏఎన్ఎం రెబికా, అంగన్‌వాడీ టీచర్లు అంజమ్మ, లలిత, ధనమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

మునుగోడు: మండలంలోని కొంపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం పౌష్టికాహారంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు సీడీపీఓ లావణ్యకుమారి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శివేష, పాఠశాల హెచ్.ఎం వెంకటరమణ, అంగన్‌వాడీ టీచర్లు కళమ్మ, సునిత, ఆయాలు నర్సమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లిలో ఒకటి.. మిగతాచోట్ల నిల్



కేతేపల్లి : నామినేషన్లు స్వీకరించేందుకు కూర్చున్న ఆర్వోలు, అధికారులు



నకిరేకల్ : నామినేషన్ల కౌంటర్‌ను పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ శ్రీనివాస్‌రావు



నార్కట్‌పల్లి ఎంపీటీసీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న బీజేపీ నాయకుడు నడింపల్లి శ్రవణ్

నార్కట్‌పల్లి: జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో భాగంగా మొదటి రోజు గురువారం నార్కట్‌పల్లి–1 ఎంపీటీసీ స్థానానికి ఒక నామినేషన్ దాఖలయ్యిందని రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. నామినేషన్ కేంద్రాన్ని నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, చండూర్ ఆర్డీఓ శ్రీదేవి పరిశీలించారు. వీరి వెంట ఎంపీడీఓ ఉమేష్, ఎంఈఓ నరసింహ ఉన్నారు. నార్కట్‌పల్లి 1 ఎంపీటీసీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న బీజేపీ నాయకుడు నడింపల్లి శ్రవణ్ నామినేషన్ వేశారని పేర్కొన్నారు.

నల్లగొండ మండలంలో నిల్..

రామగిరి(నల్లగొండ): నల్లగొండ మండలంలో మొదటి రోజు జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. నల్లగొండ ఎంపీడీఓ కార్యాలయంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ కేంద్రాలను వేర్వేరుగా ఏర్పాటు చేశారు. మొత్తం 13 ఎంపీటీసీ స్థానాలకు నాలుగు నామినేషన్ కౌంటర్లను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్, ఎన్నికల సిబ్బంది ఏఓ శ్రీనివాస్, ఏఈ షఫీయుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ల కౌంటర్లు తనిఖీ చేసిన జెడ్పీ సీఈఓ

నకిరేకల్ : ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో నకిరేకల్‌లోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కౌంటర్లను గురువారం జెడ్పీ సీఈఓ బీ.శ్రీనివాస్‌రావు తనిఖీ చేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీటీసీ నామినేషన్ల కోసం మూడు, జెడ్పీటీసీ నామినేషన్ల స్వీకరణ కోసం ఒకటి చొప్పున మొత్తం నాలుగు కౌంటర్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సుధాకర్, జెడ్పీటీసీ ఎన్నికల ఆర్ఓ కొండయ్య, ఎంపీటీసీ ఎన్నికల ఆర్ఓలు చల్మరాజు, శ్రీనివాసాచారి, ప్రవీణ్, సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో నకిరేకల్‌లోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నాలుగు కౌంటర్ల వద్ద తొలిరోజు ఒక్కరు కూడా నామినేషన్లు దాఖలు చేయలేదు. నామినేషన్ల సెంటర్ వద్ద నకిరేకల్ సీఐ వెంకటేశం, ఎస్ఐ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సుధాకర్, జెడ్పీటీసీ ఎన్నికల ఆర్ఓ కొండయ్య, ఎంపీటీసీ ఎన్నికల ఆర్వోలు చల్మరాజు, శ్రీనివాసాచారి, ప్రవీణ్, సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి: మండలంలోని 11 ఎంపీటీసీ, ఒక జెడ్పీటీసీ స్థానానికి ఎన్నికల నామినేషన్ పత్రాల స్వీకరణ ప్రక్రియ శుక్రవారం ప్రారంభమయింది. కేతేపల్లి ఎంపీడీఓ కార్యాయంలో నాలుగు ఎంపీటీసీ స్థానాలకు కలిపి ఒక ఆర్వో చొప్పున.. 11 ఎంపీటీసీ స్థానాలకు ముగ్గురు ఆర్వోలను, జెడ్పీటీసీ స్థానానికి సంబంధించి జిల్లాస్థాయి అధికారిని ఆర్వోగా నియమించారు. అయితే తొలిరోజు ఒక్కరు కూడా నామినేషన్ పత్రాలు దాఖలు చేయలేదు. ఆర్వోలు ఉదయం పదిన్నర గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఖాళీగానే ఎంపీడీఓ కార్యాలయంలో కూర్చున్నారు.

శాలిగౌరారం: స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మొదటి విడతలో జెడ్పీటీసీ, 13 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ల దాఖలుకు గురువారం శాలిగౌరారం ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నాలుగు నామినేషన్ స్వీకరణ కౌంటర్లు ఏర్పాటు చేశారు. ప్రతీ కౌంటర్‌కు ఒక రిటర్నింగ్ అధికారితోపాటూ సిబ్బందిని నియమించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రం వద్ద ఎస్ఐ సైదులు నేతృత్వంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కాగా మొదటిరోజు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు.

కట్టంగూర్ : స్థానిక సంస్థల తొలి విడత ఎన్నికల ప్రక్రియలో భాగంగా కట్టంగూర్ మండలంలోని ఒక జెడ్పీటీసీ, 13 ఎంపీటీసీ స్థానాలకు ఈసీ ఆదేశాల మేరకు ఎంపీడీఓ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి గుండ్లపల్లి సతీష్ గురువారం నోటిఫికేషన్ ప్రదర్శించారు. అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసేందుకుగాను జెడ్పీటీసీకి ఒక కౌంటర్, ఎంపీటీసీలకు 4 కౌంటర్‌లను అధికారులు ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని మండల ప్రత్యేక అధికారి సతీష్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, ఎంపీఓ స్వరూపారాణి, ఎస్ఐ మునుగోటి రవిందర్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

దాఖలు కాని నామినేషన్లు

తిప్పర్తి : ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి తిప్పర్తి మండలంలో మొదటి రోజు అభ్యర్థుల నుంచి ఒక్కటి కూడా నామినేషన్ అందలేదని మండల ప్రత్యేక అధికారి, ఎన్నికల ఆర్ఓ ఛాయాదేవి గురువారం తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఓ, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు

నల్లగొండ టౌన్: జనాభా దామాషా ప్రాతిపదికన ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు పందుల సైదులు, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్ అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌పై ఆధిపత్య శక్తుల కుట్రలను వ్యతిరేకిస్తూ గురువారం నల్లగొండలోని పూలే విగ్రహం ఎదుట బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలు చేసిన ఉద్యమాల ఫలితంగా రాష్ట్ర అసెంబ్లీ 42 శాతం రిజర్వేషన్‌పై ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందన్నారు. బీసీ రిజర్వేషన్లపై కోర్టు స్టే ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జోగు నగేష్ , కర్నాటి యాదగిరి, మార్గం సతీష్ కుమార్, గడగోజు విజయకుమార్, చిన్నోజు రాజు, కన్నబోయిన రాజుయాదవ్, పొగాకు రవికుమార్ యాదవ్, శ్రీకాంత్, తరుణ్ యాదవ్, మహేష్ శివకుమార్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

కేతేపల్లి: మండలంలోని చీకటిగూడెం మాజీ సర్పంచ్ కోట వెంకటేశ్వరావుతోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు గురువారం నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ప్రదీప్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, నాయకులు బొప్పని సురేష్, జి.సత్యనారాయణ, కోట సంపత్‌రావు, పూర్ణచందరావు, నల్లపు నాగేశ్వరావు, రాజు పాల్గొన్నారు.



పార్టీలో చేరుతున్న మాజీ సర్పంచ్ కోట వెంకటేశ్వరరావు